తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
10 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## గోదావరి నది తీరం పరిశీలన
## ధర్మపురి లోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



వార్తా మెయిన్ పేజీలో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కొనసాగిస్తుంది

- చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..

వార్తా మెయిన్ పేజీలో



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

**సుల్తానాబాద్,మార్చి 09(జనంసాక్షి) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో మండలం లోని ఐత్రాజుపల్లి గ్రామం లో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యం తో ,లయన్ గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది.దాదాపు 150 మంది కి పరీక్షలు నిర్వహించగా,ఇందులో 32 మంది కి కంటి ఆపరేషన్ కొరకు గుర్తించి, రేకుర్తి హాస్పిటల్ బస్ లో పంపించడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని వినియోగించుకొని కంటి అపరేటిన్ కు వెళ్ళినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టిఉచిత కంటి వైద్య శిబిరం మా గ్రామం లో నిర్వహిచినందుకు అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావుకు లయన్ దీకొండ భూమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో



కార్యదర్శి ఎర్రబెల్లి సుధీర్ రావు,కోశాధికారి తమ్మనవేని సతీష్,వైస్ ప్రెసిడెంట్ పూసాల సాంబ మూర్తి, లయన్ కన్న రమేష్,ఆడెపు సదానందం, గ్రామ ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి,వార్డుమెంబర్ గుడాల మారుతి,దాసరి రాజిరెడ్డి గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి!!
### కౌన్సిలర్లు చింతల రాజు, వర ప్రదీప్!!

**సుల్తానాబాద్,మార్చి 09(జనంసాక్షి) :**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొరవ తీసుకొని పెరిక గిద్ద హనుమాన్ దేవాలయం వరకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయడంతో, సోమవారం రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించగా ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, రోడ్డు పనులను పర్యవేక్షించి,ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు. లేనియెడల రోడ్డు నిర్మాణ పనులపై విచారణ జరిపించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.





## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు
## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 09 (జనంసాక్షి);**
ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ ? 20, సంక్షేమ శాఖకు ? 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ ? 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున ? 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున – 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.ఇట్టి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.



## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష
### ప్రజావాణికి 352 దరఖాస్తులు: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ మార్చి 09 (జనంసాక్షి) :**
ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ పాఠశాలకు ప్రభుత్వం అందించిన ఫర్నిచర్ ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట, మార్చి 09, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామం లోని ఫ్రీ ప్రైమరీ పాఠశాలకు 4 రోజుల క్రితం ప్రభుత్వం పంపించిన ఫర్నిచర్‌ను సోమవారం సర్పంచ్ కల్లూరి బాపు రెడ్డి ప్రారంభించారు. గ్రామస్థులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ కల్లూరి బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్క శంకర్ గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, ఉప సర్పంచ్ యాదగిరి, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు, అంగవాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇసుకను తక్కువ ధరకు అందించేలా చూడాలి



### సర్పంచ్ కొండ రమేష్

**ఎల్లారెడ్డిపేట, మార్చి 09, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు, గ్రామస్థులకు ఇసుక దొరకపోవడంతో స్థానిక రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు కోరగానే సోమవారం గ్రామానికి ఇసుక సరఫరా చేసినందుకు మా గ్రామస్థులందరి తరపున కలెక్టర్, తహాశీల్దార్ సుజాత, రెవెన్యూ అధికారులకు ధన్యావాదాలు తెలుపుతున్నామని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు. గొల్లపల్లి గ్రామంలో ట్రాక్టర్‌కు ఇరవై ఐదు వందలకు ఇసుక ఇవ్వడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు స్పందించి ఇంకా కొంచెం ధర తగ్గించేలా చర్యలు సుకోవాలని కోరారు.

## వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం



**కథలాపూర్, మార్చి 9(జనం సాక్షి** )కథలాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం రోజున హాజరైన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 100 లో భాగంగ మండల వైద్యాధికారులు అయిన డా.పి.సింధూజ మరియు డా. జి .రచన తేదీ. 12.03.2026 గురువారం రోజు కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించు ప్రత్యేక వైద్యారోగ్య శిబిరమును మరియు తేదీ.04.04.2026 శనివారం పీ హెచ్ సి అంబారిపేటలో నిర్వహించు వైద్యారోగ్య శిబిరంను అలాగే ఈ నెలలో చేపట్టు హెచ్ పీ వి వాక్సినేషన్ కార్యక్రమం గురించి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, 14సం.లు నిండిన బాలికలు సద్వినియోగ పరచుకునేందుకు, వైద్య శిబిరం విజయవంతం చేయుటకు తగు తోడ్పాటును అందించవలసిందిగా కోరినారు.హెచ్ పీ వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వైరస్ వల్ల వచ్చే క్యాన్సర్ ల గురించి మరియు ఆ వైరస్ ప్రభావంతో వచ్చే క్యాన్సర్ ల నుండి బాలికలను రక్షించుటకు చేపట్టే హెచ్, పి, వి. టీకా గురించి అవగాహన కల్పించనైనది.ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారులు డా.పై.సింధూజ, డా. జి.రచన, ఎంపిడిఓ ఎం.శంకర్, సిహెచ్ఓ వేణుగోపాల్ ,ఏ ఎన్ ఎం శిరీష, ఆశాకార్యకర్తలు దివ్య, దేవిక పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత పాటించాలి

**ముస్తాబాద్ మార్చి 9 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్మశాన వాటికలో క్లీనింగ్ . తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం దాని ద్వారా ఎరువుల తయారీ నర్సరీని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల్లో గ్రామంలో పరిశుభ్రత పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలు రోడ్లు చెరువు కుంటలు చెత్తాచెదరని తొలగిస్తూ గ్రామంలో పనులు కొనసాగుతున్నాయ. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది పాలకవర్గం పాల్గొన్నారు



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఫైవ్ ఇంక్లైన్ మదీనా మసీద్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ పార్టీ కీ నన్ను ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు కఠోర దీక్షతో అందరు కూడా ప్రతిరోజు ఎంతో కష్టంతో శ్రద్ధతో ప్రతిరోజు కూడా నీతి నిజాయితీతో రంజాన్ మాసం లో రోజా దీక్ష తీసుకొని నెల రోజుల పాటు ఉపవాసం ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. అదేవిదంగా సోమవారం ఇఫ్తార్ విందులో పాల్గొన్న సోదరులకు ప్రత్యేకంగా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ మైనార్టీ సోదరులందరూ ఐక్యమత్యం గా ఉంటూ ఆనందంగా జీవించాలని ఆ అల్లా దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని తెలిపారు.అదేవిధంగా ముస్లిం సోదరుల కుటుంబాలలో ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,ముజీబ్ అక్బర్,గుమ్ శావలి,అబ్దుల్ ఖాదీర్, మీర్జా హస్సేన్, చిస్తి ఏజాజ్, షరీఫ్ ఉమర్ భాయ్, సయ్యద్,అక్బర్, రాజ్ మొహమ్మద్, యాఖుబ్, బొబ్బిలి సతీష్, ఎరవెల్లి శ్రీనివాస్ రావు బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన

### సైబర్ క్రైమ్ ఎసిపి డివి రంగారెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** సమాజంలో మహిళల భద్రత ఒక ముఖ్యమైన అంశంగా మారుతున్న నేపథ్యంలో, మహిళల భద్రతపై అవగాహన కల్పించడానికి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, రామగుండం ఏసీపీ. డి. వి. రంగా రెడ్డి, ఆయన బృందం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఏసీపీ డి. వి. రంగారెడ్డి పి పి టి ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాల గురించి, వాటి నుంచి ఎలా జాగ్రత్తపడాలి అనే విషయాలపై,సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకపోవడం, అనుమానాస్పద లింకులు, కాల్స్‌కి స్పందించకపోవడం వంటి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. సైబర్ వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం అవగాహన చాలా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.సైబర్ సెక్యూరిటీ బృందం సభ్యులు ఎస్ఐ. మారుతీ, పి.సంతోష్ సతీష్, మౌనిక, మంజుల, శ్రీధర్ విద్యార్థులతో చర్చించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, డబ్ల్యూ ఈసి కోఆర్డినేటర్ డాక్టర్ శారద, సభ్యులు కిరణ్మయి, శ్రీదేవి ,సుమలత, ప్రత్యూష, స్రవంతి, సమత, ఉషారాణి, జలజ, శ్రీలత, నరేష్, అజయ్, సతీష్, కిరణ్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన




**గోదావరిఖని, జనంసాక్షి :** ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం ఆర్జీ.1 జియం కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బిస్వ భూషణ్ ప్రుస్టి , గౌరవ అతిథులుగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్(సెంట్రల్) మంచిర్యాల ఎట్ రామగుండం, యం.డి యూసప్ చౌటుపల్లి, ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఆర్జి 1 అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్, అర్జీ.1 అన్ని గనుల సంక్షేమాదికారులు వివిధ ఉన్నతాధికారులతో ఉద్యోగులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భం గా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ బిస్వ భూషణ్ ప్రుస్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడుఉన్న 29 చట్టాలను కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ గా తేది 21. నవంబర్ నుండి మార్చడం జరిగినదని దీని అమలు పై అవగాహన కార్యక్రమం ద్వారా అందరికీ ఉపయోగకరమైన మార్గదర్శకాలు లభిస్తాయని కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం ,కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త లేబర్ కోడ్స్ సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరం అని తెలిపారు. అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ బిస్వ భూషణ్ ప్రుస్టికు అధికారులు పుష్పగుచ్ఛము అందజేసి శాలువతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమములో ఎసియంవో డాక్టర్ అంభిక, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రేమేష్, డిజియం సివిల్ వర ప్రసాద్, డిజియం ఎక్స్ ప్లోరేషన్ రమేష్, పర్సనల్ అధికారులు నాగుల వేణు, ఫిరోజ్ ఖాన్ హనుమంతరావు, సెక్యురిటి అధికారి వీరారెడ్డి, కాంట్రాక్టర్లు, అన్ని గనుల సంక్షేమాదికారులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నగర్ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**రామగిరి జనం సాక్షి:01**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్‌డఆర్ సైట్ అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూర్ అయ్యాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. రూ. 1.50 కోట్ల నిధులు మంజూర్ అయ్యాయి. లక్ష్మీ నగర్‌లో సీసీ-సిమెంట్ రోడ్డుల నిర్మాణానికి రూ.ఒక కోటి, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాకు మెరుగుపర్చేందుకు రూ.25 లక్షల నిధులను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మొదటి విడత లో భాగంగా మంజూరు చేశారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో డీ.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయడం జరిగింది. సింగరేణి యాజమాన్యం మెగా ఓపెన్ కాస్ట్ అనుమతుల కొరకు గత డిసెంబర్ 19వ తేదీన సెంటినర్ కాలనీ జేఎన్టీయూ కాలేజ్ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఈ ప్రాంతంలో లద్నాపూర్ ఆర్‌డ ఆర్ సైట్ కు జరిగిన అన్యాయంపై సవివరంగా వివరించారు. దీనితో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జనవరి 6వ తేదీన లక్ష్మీ నగర్ ప్లాట్లలో పర్యటించారు. సమస్య తీవ్రంగా ఉందని గుర్తించి నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచంద్ర రావు, ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్ననీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణిరమేష్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ




**సిరిసిల్ల టౌన్ మార్చి 9 (జనం సాక్షి)** ప్రతి ఒక్కరూ తడి చెత్తను పొడి చెత్తను ట్రాక్టర్ కు అందించాలని, పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు.సోమవారం మున్సిపల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో ఎం,సి,ఎస్, చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై 5ని రన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పారదర్శక పాలన సాగించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా సోమవారం 5కే రన్ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో సిరిసిల్లలో స్వచ్ఛత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టి అందులో విజయం సాధించి జాతీయ స్థాయిలో అవార్డులను తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూఅదేవిధంగా ప్రజలందరూ ఇప్పుడు కూడ తప్పనిసరిగా తమ గృహ వ్యాపార సంస్థల నుండి వెలువడే చెత్తను తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా విభజన చేసి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. పాలిథిన్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించి పూర్తిస్థాయిలో స్వచ్ఛత నియమాలను పాటిస్తూ సిరిసిల్ల ను ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దాలని ఇందులో ప్రతి ఒక్కరూ భాగం కావాలని అన్నారు.అనంతరం స్వచ్ఛత నియమాలను పాటించేలా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో చైర్పర్సన్ ఆధ్వర్యంలో చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాష, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, అధికారులు మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు సిబ్బంది పుర ప్రముఖులు , ప్రజలు పాల్గొన్నారు.

# చిచ్చర పిడుగు 'అయాన్ష్

### ఒకే రోజు రెండు మెడల్స్ సాధించిన కరాటే కిడ్



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక తిలక్ నగర్ డౌన్ కు చెందిన రాకం శ్వేత-కిరణ్ కుమారుడు కరాటే కిడ్ అయాన్ష్(8) ఆదివారం జరిగిన 5వ రాష్ట్రస్థాయి ఓపెన్ ఇన్ ఆల్ స్టైల్ కుంగ్ ఫూ, కరాటే చాంపియన్ షిప్-2026, అంతర్ రాష్ట్రీయ కరాటే చాంపియన్ షిప్ -2026 టోర్నమెంట్స్ లో పాల్గొని ఒకే రోజు రెండు మెడల్స్ సాధించాడు. స్థానిక చంద్రశేఖర్ నగర్ లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న ఈ సూపర్ కిడ్ డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ మాస్టర్ పి.చందు వద్ద కరాటేలో గత 5నెలలుగా శిక్షణ పొందుతున్నాడు. అయాన్ష్ పాల్గొన్న మొదటి టోర్నమెంట్స్ ఇవే కాగా.. ఒకే రోజు వేర్వేరు చోట్ల జరిగిన రెండు టోర్నమెంట్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రెండు మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నాడు. ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో డ్రాగన్ స్వోర్డ్ కుంగ్ ఫూ అకాడెమీ నిర్వహించిన టోర్నమెంట్ లో కటాస్ విభాగంలో రజత పతకం సాధించగా, మంచిర్యాల జిల్లా రామకృష్ణా పూర్ లో జెన్ షిటో ర్యూ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం అందుకున్నాడు. కాగా 8సంవత్సరాల వయసులోనే అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ చిన్నారి భవిష్యత్ లో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు అందుకోవాలని మాస్టర్ చందు, తల్లిదండ్రులు శ్వేత-కిరణ్ ఆకాంక్షించారు.

# ఇసుక లారీ పట్టివేత

**కథలాపూర్, మార్చి 9(జనం సాక్షి )** కథలాపూర్ మండల బొమ్మేన గ్రామ శివారు లోని సోమవారం రోజున అక్రమ ఇసుక లారీ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేని టీ, ఎస్.18 టీ 8019 గల నెంబర్ లారీ రెవెన్యూ అధికారులు పట్టుకోవడం జరిగింది.ఈ లారీ ఆర్మూర్ కు చెందిన రజనీకాంత్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తనట్లు కథలాపూర్ ఎస్ ఐ రవికిరణ్ తెలియజేశారు.ఎస్ఐ రవికిరణ్ తెలియజేశారు.



# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొల్లూరు సుధాకర్ కి రూ. 75 వేలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సుధాకర్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందు తున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 75 వేలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ట్రాక్టర్ బోల్తా పడి కార్మికుడు మృతి చెందిన స్థలాన్ని పరిశీలించిన సీఐ నాగేశ్వరరావు



**ముస్తాబాద్ మార్చ్ 9 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శనివారం రాత్రి ట్రాక్టర్ బోల్తా పడి ఒరిస్సా వలస కార్మికుడి మృతికి కారణమైన సంఘటనా స్థలాన్ని సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు స్థానిక ఎస్సై గణేష్ తో కలిసి సోమవారం పరిశీలించారు. మండలంలోని పోతుగల్ గ్రామంలో ఇటుక బట్టీల నిర్వాహకుని వద్ద ఒరిస్సా నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారు. నలుగురు కార్మికులు కలిసి ఇటుకను మండలంలోని ఓ గ్రామంలో దింపి తిరుగు వచ్చు క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పొలాల్లో పడిపోగా ట్రాక్టర్ నడుపుతున్న లోహానంద కుమార్( 33) తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండగా మరో ఇద్దరికి స్వల్పంగా గాయాలు కావడంతో వారిని వెంటనే చికిత్స కోసం సిద్దిపేట సివిల్ హాస్పిటల్ కి తరలించగా నందకుమార్ అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై మృతుని తండ్రి ధనార్జన లోహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఇందులో భాగంగా సిరిసిల్ల రూరల్ సీఐ సోమవారము ట్రాక్టర్ బోల్తా పడిన స్థలాన్ని స్థానిక ఎస్సై గణేష్ తో కలిసి పరిశీలించారు. ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో భాగంగా సంఘటన స్థలాన్ని పరిశీలించమని అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సిఐ తెలిపారు

# ఈనెల 16వ తేదీన భవన నిర్మాణ కార్మికుల ధర్నా కార్యక్రమం విజయవంతం చేయండి




**కరీంనగర్ టౌన్ మార్చి 9 ( జనం సాక్షి )** ఈనెల 16 తేదీ నుండి జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (అమెజ)జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు.ఈరోజు ముకుంద లాల్ మిశ్ర భవన్లో అమెజ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం 16 తేదీన భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కారం చేయాలని,ఊాఅ హెల్త్ టెస్టులు రద్దు చేయాలని,ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన నిధులను ఉపసంహరణ చేయాలని ,60 సంవత్సరాల నిండిన వారికి రూ.10 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోసం లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దీనికి పెండింగ్ క్లెయిమ్స్ లబ్ధిదారులు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ జిల్లా కోశాధికారి వట్టి జగదీష్,జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న,రేణుకుంట సారయ్య,జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, ఇజ్జగిరి సుధాకర్ పాల్గొన్నారు.

## సామాజిక మార్పుతోనే మహిళల్లో సాధికారత



**మెట్ పల్లి,మార్చి 9( జనం సాక్షి )**మెట్ పల్లి పట్టణ సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా, సోమవారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ, సామాజికంగా వచ్చే మార్పులే మహిళలకు సాధికారత తెచ్చిపెడతాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తున్నప్పటికి, పనిచేసే చోట వారు కొంత లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం దురదృష్టకరం అన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే అలాంటి ఉద్యోగినిలు చట్టపరమైన రక్షణ కోసం మండల న్యాయసేవ కేంద్రాల్ని సంప్రదించవచ్చాన్నారు. పురుషుల్లోనే కాదు, వారికన్నా మేమేం తక్కువ కాదని మహిళల్లోను మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ఆయన మహిళా న్యాయవాదులు సిబ్బంది తో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, మహిళా న్యాయవాదులు మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతి, మెడిచెల్మల సుమలత, ఇందిర, విజయలక్ష్మి, భాగ్య లక్ష్మి, స్వాతి, సరిత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన సెక్యూరిటీ గార్డుకి వేతనంతో కుడిన సెలవులు ఇవ్వాలి



**రామగిరి జనం సాక్షి :03**ఆర్జీ 3 ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ వద్ద పనిచేస్తున్న బొజ్జ పల్లి శ్రీ సాయి అనే ప్రైవేట్ గార్డ్ మార్చ్ ఆరో తేదీ నా రాత్రి షిఫ్టులో సి సి 13 బి బెల్టు వద్ద డ్యూటీ చేస్తున్న క్రమంలో ఉదయం 3 గంటల 30 నిమిషాలకు దొంగలు వచ్చి రోలర్స్ కారులో లోడు చేస్తున్న గ్రామంలో అడ్డుకోవడంతో ఈ యొక్క ప్రైవేట్ గార్డ్ పై నుండి దొంగలు కారు తో గుద్ది వెళ్లిపోయారు దీనివల్ల ఈ యొక్క ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గాయాల పాలు అయ్యాడు ఇట్టి విషయంపై ఈరోజు ఆర్జీ 3 జిఎం ఎస్. మధుసూదన్ గారికి కలిసి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న వినతిపత్రం ఇవ్వడం జరిగింది గాయాల పాలు అయినటువంటి ఈ ప్రైవేటు గాడ్ కు ఉచిత వైద్యం వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని అదేవిధంగా ఇత్తడిని గాయపరిచిన దొంగలపై కేసు పెట్టాలని విషయాలపై జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రీ సెక్యూరిటీ అధికారి షబ్బీర్ గారికి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం రమేష్ వి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారుద

## గజ సింగవరం గ్రామంలో బోరు మోటార్ ప్రారంభం



**గంభీరావుపేట మార్చి (జనం సాక్షి);**గంభీరావుపేట మండలంలోని గజ సింగవరం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను సోమవారం గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఉప సర్పంచ్ భాస్కర్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ విమల మాట్లాడుతూ గ్రామంలోని 10వ వార్డు మరియు 1వ వార్డుల్లో తాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నూతనంగా బోరు మోటార్ పంపు సెట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా ఆయా వార్డుల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పాలకవర్గ సభ్యులు జెల శంకర్, దేవయ్య, అంజయ్య, శ్రీను, రాములు, నాయకులు రాజేష్, చంద్రం, బాల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన



**చొప్పదండి, మార్చి 9 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్?కాట్నపల్లి గ్రామాల్లో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ ఉ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్?2 మరియు యూనిట్?5 వాలంటీర్లు రుక్మాపూర్ మరియు కాట్నపల్లి గ్రామాల్లో ఇంటింటా తిరిగి తడి చెత్త, పొడి చెత్త వేరు వేయడం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్తను వేరు చేయడం ఎంత ముఖ్యమో వివరించారు.అనంతరం కోనరావుపల్లి సర్పంచ్ కోరిక మేరకు యూనిట్?5 వాలంటీర్లు ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో , పరిసర ప్రాంతాల్లో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు సర్పంచ్ వేణుగోపాల రాజు, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి జూన్ నెలలో నిర్వహించే బడిబాట కార్యక్రమంలో తమవంతు సహాయాన్ని అందించడానికి సిద్ధమని తెలిపారు.అలాగే గ్రామ మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి, వారి కార్యకలాపాల గురించి వివరాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాలు చిన్న స్థాయి పరిశ్రమలు ప్రారంభిస్తే వారి ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుందని సూచించారు. ఇందుకు సంబంధించి వివిధ సంస్థల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు తాము సహాయం చేస్తామని వాలంటీర్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన ఇంటెలెక్చువల్ సెషన్‌లో భాగంగా వెక్టర్ అకాడమీ డైరెక్టర్ అనంత పద్మనాభ స్వామి విద్యార్థులను ఉద్దేశించి పర్సనాలిటీ డెవలప్మెంట్ పై మోటివేషన్ లెక్చర్ ఇచ్చారు.ఈ సందర్భంగా యూనిట్?2 ప్రోగ్రాం అధికారి రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం ద్వారా జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతలు కలిగిన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటే జీవితంలో విజయాన్ని సాధించవచ్చని సూచించారు. ఎన్ఎస్ఎస్‌కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, సేవాభావం మరియు సామాజిక అవగాహన పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆదరించిన నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటు




**చిగురుమామిడి మార్చ్09 (జనంసాక్షి):** దేవుడి లాంటి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ను విమర్శించే స్థాయి మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్ కు లేదని,అన్ని రకాలుగా ఆదరించిన నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు .సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10ఏళ్లు అన్ని పదవులతోపాటు,అన్ని రకాలుగా లబ్ది పొంది పార్టీ మారిన గీకురు రవీందర్ కు మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ పేరు పలికే అర్హతే లేదన్నారు.మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని,రైతులకు సాగునీరు అందడం లేదని, విద్యుత్ కోతలు ఉన్నాయని రైతుల పక్షాన ప్రశ్నించినందుకు జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు సతీష్ కుమార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మెప్పు పొందాలన్న అత్యుత్సాహంతో గీకురు రవీందర్ మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ,మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అండదండలతో రాజకీయంగా ఎదిగి,వారు పెట్టిన భిక్షతోనే రాజకీయం చేస్తున్న రవీందర్ సతీష్ కుమార్ పై అడ్డగోలు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు రవీందర్ గెలుపు కోసం ఎంతో కృషి చేస్తే, కార్యకర్తలపై ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయనకే చెల్లుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీలో రవీందర్ అనే వ్యక్తి చెల్లని రూపాయిగా తిరుగుతు,ఎలాంటి హోదా లేకున్నా ఆగమవుతున్నారని చెప్పారు.గీకురు రవీందర్ తీరును మండల ప్రజలు అందరూ గమనిస్తున్నారని భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో గెలుపే లేకుండా చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,మాజీసర్పంచులు కనుగంటి భూమిరెడ్డి,బోయిని శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ మండల ప్రచార కార్యదర్శి,బెజ్జంకి రాంబాబు, రైతుబంధు సమితి మాజీమండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి ,గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ యాదవ్,పిల్లి వేణు,మాజీ కో ఆప్షన్ నెంబర్ మక్బుల్ పాషా,సీనియర్ నాయకులు మహంకాళి కొమరయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు, సర్వర్ పాష,దొనపాటి కిష్టరెడ్డి,పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ

**(మల్లాపూర్, మార్చి09,(జనంసాక్షి)**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మల్లాపూర్ మండలము లో వివిధ గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు. వెంకట్ రావు పేట గ్రామం లో మహిళా సమాఖ్య భవనము, మల్లాపూర్ మండల కేంద్రం లో ఒక మహిళా సమాఖ్య భవనం నిర్మాణం కొరకు భూమి పూజ చేసారు.మండలం లో బెల్ట్ షాప్ లు, గంజాయి నివారణ కోసం పాటుపడతానని అన్నారు. వాల్గొండ సర్పంచ్ వసంత,గొర్రెపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, గొర్రెపల్లి ఉప సర్పంచ్ రాజు, ఎర్ర రమేష్ అడ్వకేట్ పలువురు వార్డు సభ్యులు, సుమారు 200 మంది కార్యకర్తలు నర్సింగ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.పలువురికి సీ.ఎం. ఆర్.ఎఫ్ చెక్కులు,ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప లత -నర్సయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ రెడ్డి,మల్లాపూర్ ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వెంకట్ రావుపేట సర్పంచ్ వెంకటేష్, మొగిలిపేట సర్పంచ్ గోల్కొండ కళ -రమేష్, వాల్గొండ సర్పంచ్ తోపారపు వసంత, శాఖపు రపు మల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు నేటి మంథని పర్యటన రద్దు

## బుధవారం పర్యటించనున్న మంత్రి



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని పర్యటన మంగళవారం అనివార్య కారణాల వలన రద్దయింది. హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబుకు అత్యవసర మీటింగ్ ఉన్నందున, బుధవారం మంత్రి శ్రీధర్ బాబు పర్యటిస్తారని మంత్రి వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99) రోజుల యాక్షన్ ప్లాన్ కు సంబంధించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు మంథని మండలంలో 20 లక్షలతో నిర్మించిన గుమ్మునూరు గ్రామపంచాయతీ ప్రారంభోత్సవంతో పాటు 3 కోట్ల 75 లక్షలతో గుమ్మునూరు నుండి దంతలపల్లి మీదుగా కాకర్ల పల్లి వరకు బిటి రోడ్ శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు నూతన మంథని మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు మంథని మున్సిపాలిటీ మజీద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా మైనార్టీ ముస్లిం సోదర సోదరీమణులకు నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనను న్నారు. సాయంత్రం 6:30 కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా గాంధీ చౌక్ లో ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అదే విధంగా సాయంత్రం 7:30 కు రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొని అక్కడ టీసీఎస్ వారి ద్వారా 100 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ... వారికి ఉద్యోగ పత్రాలని ఇవ్వనున్నారు. ఆడిటోరియం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేయనున్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమం



**రామగిరి జనం సాక్షి :**ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమము సోమవారం జియం కార్యలయం నందు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి , గౌరవ అతిథులు గా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మంచిర్యాల, రామగుండం, యం.డి.యూసప్ చౌటుపల్లి, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొన్నారు. ముందుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి గారినీ సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం వివిధ గనుల, విభాగాల అధికారులకు, సంక్షేమ అధికారులకు, కాంట్రాక్టర్లకు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్ రీజియన్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న 29 చట్టాలను కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ గా 21 నవంబర్ నుండి మార్చడం జరిగినదని, దీని అమలు పై అవగాహన కార్యక్రమం ద్వారా అందరికీ ఉపయోగకరమైన మార్గదర్శకాలు లభిస్తాయని కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త లేబర్ కోడ్స్ సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, విభాగధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం

**మార్చి 9( జనం సాక్షి )**చిగురుమామిడి:ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి మండలాన్ని నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొ న్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు.అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు,వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.



# జువ్వాడి నర్సింగరావుఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్వకేట్ ఎర్ర రమేష్



**మల్లాపూర్, మర్చి09(జనంసాక్షి)**కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ,అభివృద్ధి ప్రదాత జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి ఎలాలా జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ , అలాగే ఓబులాపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం రాజేందర్, చల్లా లింగన్న, కోండ్లె రాజారెడ్డి, సమక్షంలో నేను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో గౌరవప్రదంగా చేరడం జరిగింది.ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామాభివృద్ధి మరియు పేదల హక్కుల కోసం మరింత బలంగా పనిచేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నాను.ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రాంత అభివృద్ధి మరియు సమాజంలో సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తాను.ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

# సివిల్స్ ర్యాంకర్‌కు జియంలు అభినందనలు



**రామగిరి జనం సాక్షి :**ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అఖిలభారత స్థాయిలో 55వ ర్యాంకును సాధించిన గూడెల్లి సృజన కు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అభినందనలు తెలియజేశారు. సోమవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం- రాణి లను జిఎంలు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చా నీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సింగరేణి ఉద్యోగి కూతురు సివిల్స్ లో ర్యాంక్ సాధించడం చాల సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని ఆకాంక్షించారు.అలాగే నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.తదుపరి సృజన తల్లిదండ్రులకు కార్పోరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్ అండ్ పియం) కవిత నాయుడు వారికి ఫోన్ చేసి అభినందలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య సి.జె.సురేఖ, ఐలయ్య తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ చట్టంపై వార్డు సభ్యులకు అవగాహన



**ముస్తాబాద్ మార్చి 9( జనం సాక్షి )**ఇటీవల గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యులుగా ఎన్నికైన వారికి గ్రామపంచాయతీ చట్టం జనరల్ ఓరియంటేషన్ శిక్షణ నిర్వహి ంచారు. మండల అభివృద్ధి అధికారి లచ్చులు మండల కేంద్రం లోని రైతు వేదికలో మండల ప్రజా పరిషత్ అధికారి లక్ష్యాలు అధ్యక్షతన గ్రామపంచా యతీలకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారము నిర్వహించారు మండలంలోని వందమంది వార్డు సభ్యులకు తొలి విడత శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ నిర్వాకులు ప్రియాంక,సాయి సుధ,రంజిత్,అనిల్ ఐదు రోజుల గ్రామ పంచాయతీ పరిపాలన విధానం గురించి 19 సబ్జెక్టు పై అవగాహన కల్పించారు. 100 మంది వార్డు సభ్యులు హాజరు కాలేకపోయారు కాలి కుర్చీలతో కనబడుతున్న హాల్ ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ఆర్ కళాశాలలోచేపల పెంపకంలో మూడు రోజుల శిక్షణ



**కరీంనగర్ టౌన్ మార్చు 9 ( జనం సాక్షి )**ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జంతు శాస్త్ర విభాగము,ఫిషరీస్ విభాగమూఅ/గా విద్యార్థులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అక్షయ సోషల్ సర్వీస్ సొసైటీఅను సంస్థ కేంద్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్ అనుబంధముతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల లో ప్రారంభిం చారు.ఈ కార్యక్రమానికి అతిథి టి జి సి జి టి ఏ సెక్రటరీ డాక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమము విద్యార్థులలో స్వయం ఉపాధి కొరకు ఉపయోగ పడునని దీనిని విద్యార్థులు సరిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర ్మంలో జంతుశాస్త్ర ఫిషరీస్ డాక్టర్ మహేష్, చరణ్, శ్రీవాస్తవ్ పాల్గొన్నారు

# ఘనంగా, శ్రీవాణి కళాశాల లో మహిళా దినోత్సవ వేడుకలు

## ● మహిళలు అన్ని రంగాలలో రాణించాలి ● శ్రీవాణి విద్యాసంస్థల డైరెక్టర్ లయన్ రేకులపల్లి సుష్మ






**సుల్తానాబాద్,మార్చి 09 (జనంసాక్షి)** : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే సమాజంలో మహిళలకు ప్రత్యేక మైన స్థానం ఉంటుందని శ్రీవాణి కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ లయన్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, విద్యార్థినిలు మంచి విద్యను అభ్యసించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి ఎదిగి మీ కుటుంబానికి సమాజానికి, ఆదర్శంగా నిలవాలని సూచించారు. విశిష్ట అతిథి కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మేడం మాట్లాడుతూ, మహిళలు తమ శక్తి సామర్థ్యాలను వారే స్వయంగా తెలుసుకొని వారికి ఇష్టమైన రంగాలలో రాణించాలని,అవకాశాలు అందిపుచ్చుకొని కుటుంబం సమాజ మార్పులో తమ వంతు బాధ్యత నిర్వహించాలని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ, శ్రీవాణి విద్యా సంస్థల లో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో, సుల్తానాబాద్ లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక అధ్యాపకేతర మహిళలను సన్మానించడం జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మహిళా అధ్యాపకురాలు రజిత,రచన,సౌజన్య,అనూష అధ్యాపక అధ్యాపకేత్ర బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత ఎవరింట్లో ఉంటుందో లక్ష్మీదేవి వాళ్ళింట్లో ఉంటుంది

### - యువ సంకల్పం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్



**సుల్తానాబాద్,మార్చి 09(జనంసాక్షి) :** మండలం లోని భూపతిపూర్ కస్తూరిబా పాఠశాలలో కేజీ బీవీ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, సరస్వతి మాత ఎక్కడ ఉంటుందో లక్ష్మీదేవి అక్కడ ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటే ఎక్కడికి వెళ్లినా బతుకగలమని అందుకని క్రమశిక్షణతో చదివి మనల్ని కన్నా తల్లిదండ్రులకు మనకు చదువు చెప్పిన గురువులకు పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మా ఫౌండేషన్ అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు ప్రభుత్వ స్కూల్లో చదివి మంచి ఉన్నతమైన చదువును చదవాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,దేవసాని సన్నీ,కరస్పాండెంట్ ఎం,సప్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాసోహం కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు!!



**సుల్తానాబాద్,మార్చి 09(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు కలసి పరామర్శించి వారి చిత్రపటానికి నివాళి అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దాసోహం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## మాదిగ జాగృతి సంఘం సుల్తానాబాద్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సుల్తానాబాద్,మార్చి 09(జనంసాక్షి) :** మాదిగ జాగృతి సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా మండలంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బోయిని రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు మ్యాకల శ్రీకాంత్ (మియాపూర్),ప్రధానకార్యదర్శిగా క్యాదసి రమేష్(తొగర్రాయి) కార్యదర్శిగా కనుకుంట్ల జనార్దన్ (కథంభపూర్)కోశాధికారిగా క్యాదసి చిరంజీవి (రెబ్బల్ దేవుపల్లి) సహాయ కార్యదర్శిగా శెనిగరం రాజేష్ (రామునిపల్లి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన మాదిగ జాగృతి సంఘం మండల అధ్యక్షులు బోయిని రంజిత్ మాట్లాడుతూ మాదిగ జాగ్రుతిని మండలంలో బలోపేతం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ విషారదన్ మహారాజ్ ఆలోచన విధానం మేరకు పనిచేస్తామన్నారు.

# 18నెలల అలవెన్స్ రికవరిని ఇప్పించాలని జీఎంకి వినతి



యైటింక్లయిన్ కాలనీ మార్చి 09 (జనంసాక్షి): సింగరేణి ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గనిలో 23మంది సర్దార్ స్టాట్యూటరి శిక్షణ చేసినటువంటి బదిలీ వర్కర్స్‌కీ 18 నెలల అలవెన్స్ రికవరిని తిరిగి చెల్లించాలని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. సోమవారం జీఎం చాంబర్‌లో జీఎం బండి వెంకటయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. వీకేపీ గనిలో స్టాట్యూటరి శిక్షణ తీసుకొనుటకు దరఖాస్తు చేసుకొమ్మని 2024లో సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. యాజమాన్యం ఆధ్వర్యంలో సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి అందులో 23మందిని శిక్షణకు సెలెక్టు చేసి18 నెలల ట్రైనింగ్‌కి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. గనిలో 23 మందిని రిలీవ్ చేయగా వీటీసీ ట్రైనింగ్ తదనంతరం ఈ కాలంలో ట్రైనింగ్‌లో అందరికి నాలుగు, ఐదు క్యాటగిరి జీతం చెల్లించారని తెలిపారు. ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత ఇంటర్నల్ ఆడిట్లో బదిలీ వర్కర్స్ కావడం వలన వీరు ట్రైనింగ్కు అర్హులు కారని వారికి ఇచ్చిన యాక్టింగు అలవెన్స్ బోనస్, ప్లేడేలు, పీహెచ్‌డీలకు సంబంధించిన మొత్తము జీతం నుండి పూర్తిగా రికవరి చేయడం జరిగిందని, కంపెనీ అవసరం కోసం స్టాట్యూటరీ ట్రైనింగ్ అర్హత క్యాటగిరికి వాడుకుని ఇప్పుడు వారి జీతాల నుండి మొత్తము ఒక్కొక్కరికి సుమారుగా 50,000 వేల నుండి 1,40,000 వరకు రికవరి చేయడం చాలా అన్యాయమన్నారు. వారి వద్ద నుండి రికవరి చేసిన మొత్తంను ఇప్పించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు బేతి చంద్రయ్య దాసరి శ్రీనివాస్, బేతి రవితేజ,వెంకటేష్ ఉన్నారు.



# ప్రజాపాలనలో భాగంగా 19వ డివిజన్‌లో మెడికల్ క్యాంప్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 09 (జనంసాక్షి):** ప్రజాపాలనలో భాగంగా 19వ డివిజన్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాజమొగిలి, 17వ డివిజన్ కార్పోరేటర్ అనుము స్వరూప-రాములు, 19వ డివిజన్ కార్పోరేటర్ మారెల్లి సుశీలరాజిరెడ్డి, 20వ డివిజన్ కార్పోరేటర్ తాళ్ల చినరాజయ్యలు పాల్గొని మాట్లాడారు. మన పరిసరాలను పరిశుభ్రగ ఉంచుకోవాలని ఎలాంటి చేత చెదారాలన్ని మునిసిపల్ ఇబ్బంది వచ్చినప్పుడు వారి బండ్లో వేయాలని, అలాగే ఈ హాస్పటల్లో ఏర్పాటు చేసిన వసంతులన్నిటిని వినియోగించుకోవాలని వారు కోరారు. ఆనంతరం కార్పోరేటర్ మారెల్లి సుశీలరాజిరెడ్డి మాట్లాడుతూ....ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకున్న తెలియజేయాలని దానిని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం హాస్పటల్లో ఏర్పాటు చేసిన ఓపి రూమ్స్, ల్యాబ్ గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆనంతరం నూతనంగా కారోరేటర్స్ ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా. దేవీనా, సూపర్‌వైజర్ వెంకటమ్మ, ఎఎన్ఎంలు కె. సునీత కుమారి, బి. స్వర్ణ, ఎస్. శ్రేజా, జి. మహేశ్వరి, జి. అమూల్య , నాగేశ్వరి, వి. మంజుల, ఓ. స్వరూప, కె. నాగమణి, కె. సుజాత, బి. సుభద్ర పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన డివైసిఎల్‌సి



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 09 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ రామగుండం-2 ఏరియాను డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) బిస్వభూషణ్ ప్రుస్టీ, అసిస్టెంట్ లేబర్ కమీషనర్. ఎం.డి. యూసుఫ్ సందర్శించారు. సోమవారం ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య, అధికార బృందం ఆహ్వానించి శాలువాతో ఆత్మీయ సన్మానం చేసి మొక్కను బహుకరించారు. అనంతరం ఓసీపీ-3 ప్రాజెక్టును వ్యూపాయింట్ ద్వారా పనులను పరిశీలించారు. ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ వివరాలను, కాంట్రాక్టు కార్మికులకు సరైన సమయంలో వేతనాలందు తున్నాయా అని ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కాంట్రాక్టు కార్మికులకు రక్షణ సూత్రాలను సరిగా పాటించాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, అధికార ప్రతినిధి పీ. అరవిందరావు, ఐఈడి ఏజీఎం చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, క్వాలిటీ ఆఫీసర్ సుభాష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్ఈ తిరుపతి, సివిల్ ఎస్ఇ బాలరాజు, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక చేయూతనందించిన తోటి వాకర్స్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 09 (జనంసాక్షి):** వాకర్స్, యోగ సొసైటీ సభ్యుడైన మందల సుధాకర్ రెడ్డి మూడు నెలల క్రితం డ్యూటీకి వెళ్లి వస్తుండగా పెంచికలుపేట్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడడం జరిగింది. హైదరాబాదులో చికిత్స పొంది ఈ మధ్యనే 8వ కాలనీలోని వారి ఇంటికి రావడం జరిగింది. వాకర్స్, యోగ సభ్యులందరూ కలిసి 35వేలు సభ్యుల ద్వారా సేకరించి సభ్యులందరూ కలిసివెళ్లి ఆయనకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, యోగా సొసైటీ ఉపాధ్యక్షులు పున్నం సంపత్, ప్రధాన కార్యదర్శి గంధం సాంబశివరావు, రాపాల సారయ్య బాదే శంకర్, రాజానందచారి, జాగిరి యాదగిరి, ముస్కే శ్రీనివాస్, మిట్టపల్లి చంద్రయ్య , ఓదెలు, ఐలయ్య, సుధాకర్, నాగేందర్, సత్యం, హాఫీజుల్లా ఖాన్, బాలమల్లు, రాజశేఖర్, డేవిడ్ పాల్గొన్నారు.

## జోష్ నింపిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్, గర్ల్స్ టెక్నో స్కూల్, టైనీ టాట్స్ "సయిరి" వేడుకలు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో,మార్చి 09 (జనంసాక్షి) :** విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యాలను నెరవేర్చడానికై ప్రణాళికను రూపొందించాలని, తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక రేకుర్తిలో గల ఒక ప్రైవేటు వేడుక మందిరంలో "సయిని" పేరుతో నిర్వహించినటువంటి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా విషయపట్ల పట్టు సాధించాలని, పట్టు సాధించడం ద్వారా అభివృద్ధి పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధిస్తారని అంతే కాకుండా విద్యలో సైతం ఉన్నత శిఖరాలను అవలీలగా అధిరోహిస్తానని వారు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా పాఠశాలలో ప్రేరేపిస్తూ, వివిధ విషయాల పట్ల విస్తృతంగా అవగాహన చేసి వివిధ స్థాయిలను నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలకు ఎంపిక చేయడమే కాకుండా వారి ప్రతిభను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు పయనిస్తూ నేడు ఆదర్శంగా నిలుస్తున్నామని వారు హర్షం వ్యక్తం చేశారు. రానున్నటువంటి పరీక్షల్లో పలు జాగ్రత్తలను పాటించి పరీక్షలను చాలా అద్భుతంగా రాయాలని ఘనవిజయాన్ని నమోదు చేయాలని తద్వారా తల్లిదండ్రులు సంతృప్తి చెందుతారని అభిప్రాయపడ్డారు వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రద్శించి నటువంటి పని సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పై అహర్నిశలు కృషి చేయడమేకాకుండా చక్కటి ప్రణాళికలను రూపొందిస్తున్న నరేందర్ రెడ్డి ని పదవ తరగతి విద్యార్థులు అందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9 (జనంసాక్షి)**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ర్యాలీ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాట్లాడుతూ మెడిపపన్న ఆదేశాల మేరకు అన్ని కలెక్టర్ కార్యాలయం ర్యాలీ నిర్వహించడం జరిగిందని, తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాసం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే అందించాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల సాగుభూమి కేటాయించాలని జీవో నెంబర్ 58.59 ప్రకారం అసైన్మెంట్ భూములను పట్టాచేసి అమ్ముకొనుటకు హక్కు కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు కొరకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నారని, దానితోపాటు ఇసుక, సిమెంట్ ఎస్సీలకు ఉచితంగా ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు ప్రకారం ఎస్సీలకు కూడా పోడు భూములను వర్తింపజేయాలని, విద్యకు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యా సంస్థలలో 25 శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ శాఖకు 15వేల కోట నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, పరిశుద్ధ కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి 20 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, తోళ్ల పరిశ్రమకు 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, లీడ్ క్యాప్ భూములను పరిరక్షించుటకు, చైర్మన్ నియమించి తోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేయాలని మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

## రాఘవపేట గ్రామంలోఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, సీఎం సహాయనిధి చెక్కులు, లబ్ధిదారులకు పంపిణీ

**మల్లాపూర్ మర్చి09(జనంసాక్షి)**

మండలంలోని రాఘవపేట గ్రామంలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం రోజు ప్రొసీడింగ్స్, సీఎం సహాయనిధి చెక్కు లను కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు లబ్ధిదారులకుఅందచేశారు.వారు మంగళారం లక్ష్మి, కడకుంట్ల హారిక,బండి తిరుపతి,మల్లు మదం,బాపురపు లచ్చన్న,ఓల్లెపు మమత, ఒర్సు ముత్తవ అలాగే సీఎం సహాయనిధి ద్వారా అందుకున్న మొత్తం: చిట్యాల నారాయణ ?30,000,కొమిరిశెట్టి రాజా గంగారం ?23,000, బొంత ఎల్లయ్య ? ?60,000,ఆకుల రాజు ? ?60,000సీఎం సహాయనిధి ద్వారా వచ్చిన ఈ ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సహాయాన్ని అందించేలా ప్రత్యేక చొరవ తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపార. రాఘవపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వీణవంక లో గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**వీణవంక మార్చ్ 9 (జనంసాక్షి)**

వీణవంక మండల కేంద్రంలోని వెలుగుబాట గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరీ కావడంతో సోమవారం ఆ భవన నిర్మాణానికి భూమి పూజ ఏర్పాటు చేయగా,గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ లు హాజరై భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తాళ్ళపేల్లి మహేష్, ఏపీఎం సుధాకర్,గన్ను శ్యామ్,రాజు ఎఈ లోహిత్ రెడ్డి,ఐకేపీ సిబ్బంది,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం సందర్శన



**రామడుగు(జనంసాక్షి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నాలుగవ రోజున మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి పనాన్ని వనాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన పనులను మొక్కల ఎదుగుదల, నిర్వహణ పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ , ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 10 సంవత్సరాల కళ నీటి విడుదల ఈరోజు

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భూషణ్రావుపేట కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదనతో నీటి విడుదల

**కథలాపూర్, మార్చి 9(జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని పూసలరావుపేట ఆనుకొని ఉన్న రాళ్లవారి ప్రాజెక్టు నీటి విడుదల సోమవారం రోజున ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలువ తెగిపోయిన పట్టించుకోని సందర్భంలో ఈరోజు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాల్వ మరమ్మత్తులు చేపట్టి మొదటి పంటకు నీళ్లు అందేలా కృషి చేసిన చేసి మరి రెండో పంటకు కూడా చెరువులో నీళ్లు నిలిపే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భూషణం రావు పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి మోహన్ సింగిల్ విండో డైరెక్టర్ రాకెట్ రాజిరెడ్డి సీనియర్ పార్టీ నాయకులు స్వామి రెడ్డి గడ్డం చిన్నారెడ్డి మామిడిపల్లి శేఖర్ రెడ్డి లింగారెడ్డి మాజీ సర్పంచి కూన శ్రీనివాస్ మరి తదితరులు పాల్గొనడం జరిగింది.



## మండలంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

ముస్తాబాద్ మార్చి 9 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం ఆవునూర్, తుర్కపల్లి, రామాలలక్ష్మణపల్లె గ్రామాలకు చెందిన వివిధ కుల సంఘాల అధ్యక్షులు, వార్డ్ సభ్యులు, యూత్ సభ్యులు, మైనార్టీలు భారీ సంఖ్యలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. సిరిసిల్ల లోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జనగామ శరత్ రావు, సెస్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామరావు, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మా రెడ్డి, జవ్వాజి బాలకిషన్, కోటగిరి ఎల్లయ్య ఉపసర్పంచ్ పాక రామస్వామి సతీష్ చందర్రావు, పొన్నాల పద్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ ను కలిసి వినతి పత్రం అందజేసిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9 (జనంసాక్షి)**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో క్రీడల అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల ఏర్పాటు చేయాలని ఇప్పటి వరకు ఉత్తరాది పంజాబ్ లో మాత్రమే స్పోర్ట్స్ విలేజ్ ఉందని అదే విధంగా దక్షణాది రాష్ట్రాలకు చెందిన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయటానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ని దేశ రాజధాని డిల్లీ లో కలిసి వినతి పత్రం సమర్పించిన గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు.ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు.యువ ప్రతిభను పెంపొందించడానికి మరియు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి కామారెడ్డి జిల్లాలో సమగ్ర క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన తక్షణ అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్ళనని,ఈ విషయంలో, స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల తగిన ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, ప్రతిపాదిత స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యం వల్ల క్రీడా అభివృద్ధికి ప్రత్యేక కేంద్రంగా, నివాస శిక్షణ, కోచింగ్, హాస్టళ్లు, ఆట స్థలాలు, ఇండోర్ స్టేడియంలు మరియు బహుళ క్రీడా విభాగాలకు అనుబంధ మౌలిక సదుపాయాలను అందిస్తుందనీ, దీని ద్వారా గ్రామీణ మరియు పట్టణ యువత క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుందనీ తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి ప్రతిభావంతు లైన క్రీడాకారులను గుర్తించి, పెంపొందించడం, శాస్త్రీయ శిక్షణ మరియు ఆధునిక శిక్షణ సౌకర్యాలను అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కోసం అవకాశాలను సృష్టించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందనీ, తెలంగాణ క్రీడా పర్యావరణ వ్యవస్థలో కామారెడ్డి జిల్లా పాత్రను పెంచుతుందనీ అన్నారు. కామారెడ్డి పట్టణానికి భూమి దగ్గరగా ఉన్నందున మెరుగైన కనెక్టివిటీ మరియు విద్యా మరియు నివాస సౌకర్యాలతో భూమిని గుర్తించిన తర్వాత, సంబంధిత క్రీడా అభివృద్ధి పథకాల కింద ఆమోదం మరియు నిధుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు.అందువల్ల సాధ్యాసాధ్యాల అంచనా కోసం వీలైనంత త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని మరియు తదుపరి చర్య కోసం ప్రభుత్వానికి వివరణాత్మక నివేదికను సమర్పించాలని కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రిని కలిసి విన్నవించినట్టు తెలిపారు.